
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 29.0, కనిష్ఠం 23.4
నిజామాబాద్
జిల్లా వార్తలు
5
శుక్రవారం 6 సెప్టెంబరు 2024





స్టేడియం నమూనాను పరిశీలిస్తున్న షబ్బీర్ అలీ

త్వరలో 'ఇండోర్'కు శంకుస్థాపన

● ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

నిజామాబాద్ అర్బన్, సెప్టెంబరు 5: నగరంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా త్వరలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నామని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. గురువారం ఆయన నగరంలోని పాత కలెక్టరేట్ మైదానాన్ని ఆయన పరిశీలించారు. త్వరలో పాత కలెక్టరేట్ మైదానంలో 8 ట్రాక్‌లతో ఇండరో స్టేడియం శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం నడిబొడ్డులో ఉన్న క్రీడా మైదానం స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు అమ్మే ప్రయత్నం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులకు ఉపయోగపడేలా అధునాతన సౌకర్యాలతో నూతన ఇండోర్ స్టేడియం నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తుందన్నారు. హకీంపేటలో 200 ఎకరాల్లో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జిల్లాలో అరకొర సదుపాయాలు ఉన్నా.. మాలావత్ పూర్ణ, నిఖత్‌జరీన్, ఉసాముద్దీన్, యెండల సౌందర్య వంటి ప్రపంచ స్థాయి క్రీడాకారులు వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడుగు గంగాధర్, కేశవేణు, రత్నాకర్, ఒలింపిక్ సంఘం ప్రతినిధులు బొబ్బిలి నర్సయ్య ఉన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం..

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో జిల్లాకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం లిటిల్ జెమ్స్ హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అంతకుముందు నగరంలోని అరుంధతి నగర్ దుబ్బ ప్రాంతంలో ఎస్సీ మాలసంఘం కమ్యూనిటీ హాల్, ఎస్సీ మాల (మహారాష్ట్రీయన్) కమ్యూనిటీ హాల్, ఎస్సీ మాదిగ కమ్యూనిటీ హాల్స్‌ను పరిశీలించి వాటికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలు కమ్యూనిటీ హాల్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గడుగు రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 14, 15న ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ సైక్లింగ్ పోటీలు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 5: సెప్టెంబర్ 14, 15 తేదీల్లో ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ సైక్లింగ్ పోటీలు నిర్వహించనున్నామని సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి విజయ్‌కాంత్‌రావు తెలిపారు. నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ రోడ్‌లో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపా రు. ఈ పోటీలకు దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాల బాలికలు, మహిళలు పాల్గొంటారని అన్నారు. దక్షిణభారత ఖేలో ఉమెన్స్ లీగ్ పోటీలు జిల్లాలో మొదటి సారిగా జరుగుతున్నాయని అన్నారు. గురువారం నగరంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో జిల్లా అత్యవసర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించి పోటీలకు కావాల్సిన వసతులపై చర్చించారు. ఈ పోటీలల్లో ఉమన్స్ ఎలైట్ 19 ఏళ్లపై, జూనియర్ గర్ల్స్ 17, 18 ఏళ్లు, సబ్ జూనియర్ గర్ల్స్ 2008-2011 మధ్య పుట్టిన వారై ఉండాలన్నారు. ఆసక్తిగల బాలికలు, మహిళలు ఖేలో ఇండియాఐడీ ద్వారా ఎన్ఆర్ఎస్ఆర్ ద్వారా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 10వేలు, రెండవ బహుమతి 6వేలు, మూడవ బహుమతి 4వేలు అందజేయడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు సొంత సైకిల్‌తో ఉదయం 6గంటలకు కంఠేశ్వర్ బైపాస్‌లో రిపోర్ట్ చేయాలన్నారు. వివరాలకు విజయ్‌కాంత్‌రావు 9912883331 సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు కృపాకర్‌రెడ్డి, రాజ్‌కుమార్ సుబేదార్, సూర్యప్రకాశ్, నర్సింగ్‌రావు, సురేందర్, రాకేష్‌కుమార్, వినోద్, మల్లేష్, శ్రీధర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



సర్దుబాటు తంటాలు!



- విద్యాశాఖలో ఉపాధ్యాయ డిప్యూటేషన్ల లొల్లి
- విద్యార్థులకంటే టీచర్లు ఎక్కువగా ఉన్న స్కూళ్లే అధికం
- మారుమూల ప్రాంతాలకు వెళ్లని ఉపాధ్యాయులు
- పదేళ్లుగా ఒకేచోట పనిచేస్తున్న వైనం

నిజామాబాద్ అర్బన్, సెప్టెంబరు 5: విద్యాశాఖలో ఉపాధ్యాయుల సర్దుబాటు ఇప్పుడు అధికారులకు కొత్త తంటాలు తెచ్చిపెడుతుంది. ఇటీవల విద్యాశాఖలో నిర్వహించిన బదిలీలు, పదోన్నతులతో చాలా చోట్ల ఖాళీలు ఏర్పడటంతో విద్యాబోధన కష్టమవుతుంది. దీంతో అధికారులు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాలతో జిల్లా విద్యాశాఖ అధికారి మండల విద్యాశాఖ అధికారుల నుంచి ప్రతిపాధనలు తీసుకొని సర్దుబాటు చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో ఉపాధ్యాయులు లేకపోవడంతో ప్రజాప్రతినిధులకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని ఒత్తిళ్లు వస్తున్నాయి. దీంతో ప్రజాప్రతినిధులు విద్యాశాఖ అధికారులపై సర్దుబాటు ఒత్తిళ్లు తేవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి విద్యార్థులు తక్కువ ఉన్నచోట ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఉంటే వారిని ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న చోటికి సర్దుబాటు చేయాలని సూచించడంతో విద్యాశాఖ అధికారులు సర్దుబాటు చేయడంలో నిమగ్నమయ్యారు. కొంత మంది ఉపాధ్యాయులు ప్రస్తుతం పనిచేస్తున్న చోటు నుంచి ఇతర చోట్లకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతుండగా మరికొంత మంది ఎంఈవోలు ఉపాధ్యాయులను రిలీవ్ చేయకపోవడంతో కొత్త కష్టాలు వచ్చిపడుతున్నాయి. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు ఎక్కువగా, విద్యార్థులు తక్కువ ఉన్న చోట నుంచి విద్యార్థులు ఎక్కువగా ఉన్న పాఠశాలలకు సర్దుబాటు చేసినప్పటికీ పూర్తిస్థాయిలో ప్రక్రియ పూర్తికాలేదు. గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులకు వస్తున్న ఒత్తిళ్ల నేపథ్యంలో మళ్లీ జిల్లాలో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను విద్యాశాఖ అధికారులు చేపట్టారు.

ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఒక్కడే ఉపాధ్యాయుడు

జిల్లాలో ఏకోపాధ్యాయ పాఠశాలలు 200కు పైగా ఉండగా అందులోను ఉపాధ్యాయులు కూడా ఇతర పాఠశాలలకు బదిలీ అయ్యారు. వీటికి అదనంగా పోస్టులను మంజూరు చేయకుండా ఒకరినే కేటాయించడంతో ఆ ఉపాధ్యాయుడు వెళితేనే పాఠశాల నడిచే పరిస్థితి నెలకొంది. ఒకవేళ ఉపాధ్యాయుడు సెలవుల్లో ఉంటే ఆ పాఠశాల నడిచే పరిస్థితి లేదు. ఆ ఉపాధ్యాయుడు సెలవులో ఉంటే ఇతర పాఠశాల నుంచి లేదా సీఆర్‌పీలను ఆ పాఠశాలలో ఉంచాల్సిన పరిస్థితి నెలకొంది. ఏకోపాధ్యాయ పాఠశాలలను బలోపేతం చేయాల్సి ఉండగా తాజాగా జరిగిన బదిలీలలోను ఆ పాఠశాలలకు ఉపాధ్యాయులను కేటాయించకపోవడం విమర్శలకు తావిస్తుంది. బదిలీ అయిన ఉపాధ్యాయులు రిలీవ్ కాకపోవడంతో పదేళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్నవారు ఇబ్బందులు పడుతున్నారు. డీఎస్సీ నిర్వహించి కొత్త ఉపాధ్యాయులు వస్తే తప్ప సిరికొండ, ధర్పల్లి, భీంగల్, కమ్మర్‌పల్లి, మెండోరా తదితర దూర ప్రాంత మండలాల్లో గత పదేళ్లుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులు ప్రస్తుతం రిలీవ్‌కాని పరిస్థితి నెలకొంది. బదిలీలలో ఖాళీ స్థానాల్లో కూడా ఉపాధ్యాయులను భర్తీ చేయలేని పరిస్థితి నెలకొంది. బదిలీలు, పదోన్నతులు జరిగినప్పటికీ చాలా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు, ఉపాధ్యాయుల సంఖ్యకు పొంతనలేకుండా పోతుంది. ప్రభుత్వ బడులను హేతుబద్ధీకరించాలని ఇటీవల కేంద్ర విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి సూచన చేసింది. సమగ్ర శిక్ష ప్రాజెక్టు ఆమోదిత మండలి తెలంగాణ నుంచి అందిన వివరాలను విశ్లేషించిన కేంద్ర విద్యాశాఖ వివిధ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వానికి దిశ నిర్దేశం చేసింది. ఏకోపాధ్యాయ పాఠశాలను తప్పనిసరిగా హేతుబద్ధీకరించాలని సూచించింది. జిల్లాలో 13 పాఠశాలల్లో విద్యార్థులు లేకపోవడంతో వాటిని మూసివేయాల్సిన పరిస్థితి ఉంది. అలాగే జిల్లాలో ఏకోపాధ్యాయ పాఠశాలలు 208 ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ సూచనల ప్రకారం తక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలల నుంచి ఉపాధ్యాయులను ఎక్కువ మంది విద్యార్థులున్న చోటకి బదలాయించే అవకాశం ఉంది.

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు..

: దుర్గాప్రసాద్, డీఈవో



ఎక్కడైతే విద్యార్థులు ఎక్కువ, ఉపాధ్యాయులు తక్కువగా ఉన్న చోట అలాగే ఉపాధ్యాయులు ఎక్కువ, విద్యార్థులు తక్కువగా ఉన్నచోట ఇబ్బందులు ఉంటే వారిని సర్దుబాటు చేస్తున్నాం. ఎక్కడైనా ఇబ్బందులు తమ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తున్నాం. జిల్లాలో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొనసాగుతోంది.

విద్యార్థులు తక్కువ.. ఉపాధ్యాయులు ఎక్కువ

జిల్లాలో ఇటీవల జరిగిన బదిలీలు, పదోన్నతుల్లో ఉపాధ్యాయులు ఎక్కువగా, విద్యార్థులు తక్కువగా ఉన్నచోట మళ్లీ ఉపాధ్యాయులను కేటాయించడం తీవ్ర విమర్శలకు తావిస్తుంది. మారుమూల ప్రాంతాల్లో ఉపాధ్యాయులకు బదిలీలు జరిగిన రిలీవర్ రాక వారు అక్కడి నుంచి ఇతర ప్రాంతాల్లోకి వెళ్లే పరిస్థితి లేకపోగా కొన్ని మండలాల్లో మాత్రం ఉపాధ్యాయులు, విద్యార్థుల సంఖ్యకు పొంతనలేకుండా ఉంది. దీంతో విద్యార్థులు ఎక్కువగా ఉన్నచోట ఉపాధ్యాయులు లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉండగా ఇక్కడ మాత్రం దానికి విరుద్ధంగా పరిస్థితులు ఉన్నాయి. నందిపేట మండలం మారంపల్లి, నూత్‌పల్లి ఉన్నత పాఠశాలల్లో 30లోపు విద్యార్థులు ఉంటే పూర్తిస్థాయిలో అంటే 9 మంది ఉపాధ్యాయులు ఉండగా ఇటీవల బదిలీలలో అదనంగా మరొకరిని కేటాయించారు. మాక్లూర్ మండలం కొత్తపల్లి, గుంజలి, రాంచంద్రపల్లి, బోర్గాం(కె) ఉన్నత పాఠశాలల్లో 40 మందిలోపే విద్యార్థులు ఉండగా ఆ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో 9 మంది ఉపాధ్యాయులు ఉండగా మళ్లీ అదనంగా ఒక ఉపాధ్యాయుడిని కేటాయించారు. ఇలా జిల్లాలో అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్యకు విద్యార్థుల సంఖ్యకు పొంతనలేకుండా ఉన్నప్పటికీ బదిలీలలో కేటాయింపులు చేయడం విమర్శలకు తావిస్తుంది. కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు సరైన విద్య అందడం లేదు. జిల్లా వ్యాప్తంగా 230 ఉన్నత పాఠశాలలు, 116 ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, 693 ప్రాథమిక పాఠశాలలు ఉండగా 700 వరకు ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయి. ఇటీవల నిర్వహించిన డీఎస్సీ ఫలితాలు విడుదలై కొత్త ఉపాధ్యాయుల నియామకం జరిగితే తప్ప ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసే పరిస్థితి లేదు. ఒకవేళ ఉపాధ్యాయుల నియామక ప్రక్రియ ఆలస్యమైతే విద్యావాలంటీర్లను నియమించే దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.



- పలుమార్లు వాయిదా పడిన బస్సుల ప్రారంభం
- బస్సులను సంస్థ రిజిస్ట్రేషన్ చేయకపోవడమే కారణం
- రోడ్లపై ఎలక్ట్రిక్ బస్సుల రాక మరింత ఆలస్యం

ఎలక్ట్రిక్ బస్సులు రోడ్డెక్కేదెప్పుడు?

సుభాష్‌నగర్, సెప్టెంబరు 5: జిల్లాలో ఎలక్ట్రిక్ బస్సులు రోడ్డెక్కేదెప్పుడోనని జిల్లా వాసులు ఎదురుచూస్తున్నారు. బస్సుల ప్రారంభం ఇప్పుడు.. అప్పుడు అంటూ ప్రచారం చేసిన ఆర్టీసీ అధికారులకు అన్ని అడ్డంకులే ఎదురవుతున్నాయి. సంస్థ రిజిస్ట్రేషన్ చేయకపోవడంతోనే ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. ఎలక్ట్రిక్ బస్సుల కోసం అన్ని సిద్ధం చేసి ఉంచిన ఆర్టీసీ యాజమాన్యం బస్సులను రోడ్డెక్కించడంలో మాత్రం విఫలమవుతోంది. ఇప్పటికే బస్సులు వచ్చి చాలా రోజులు అవుతున్నా బస్సులను మాత్రం రోడ్డెక్కించలేదు. గత సంవత్సర కాలంగా ఎలక్ట్రిక్ పనులు మినగతా అన్ని పనులు ముగించుకొని బస్సులను సైతం జిల్లా కేంద్రంలోని డిపో-2కు తీసుకువచ్చారు. ఇదంతా జరిగినా బస్సులు రోడ్డెక్కడంలో మాత్రం ఆలస్యం జరుగుతోంది. ఆగస్టు 9న ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారుల సమక్షంలో ప్రారంభించాల్సి ఉండగా వాయిదా వేశారు. మళ్లీ ఆగస్టులోనే మరొక తేదీ అనుకొని మళ్లీ వాయిదా వేశారు. ఇప్పటికే రెండు సార్లు ప్రారంభోత్సవాన్ని వాయిదా వేస్తూ వస్తున్నారు. దీనంతటికీ కారణం ఎలక్ట్రిక్ బస్సులకు రిజిస్ట్రేషన్ లేకపోవడమే కారణంగా తెలుస్తోంది.

ప్రారంభానికి ఆలస్యం.. రిజిస్ట్రేషనేనా?

బస్సు ప్రారంభానికి ఆర్టీసీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. జేబీఎం అనే పెద్ద ఎలక్ట్రిక్ బస్సుల సంస్థతో ఒప్పందం కుదుర్చుకొని సంస్థ యాజమాన్యం జిల్లాకు 13 బస్సులను ప్రస్తుతం కేటాయించింది. మిగతా కొన్ని బస్సులు కూడా జిల్లాకు రానున్నాయి. ఎలక్ట్రిక్ బస్సుల కోసం ఎలక్ట్రిక్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు ఆర్టీసీ చేసింది. కానీ ప్రారంభానికి నోచుకోలేదు. బస్సుల రిజిస్ట్రేషన్ ఆలస్యంతోని ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జేబీఎం సంస్థ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉండగా రిజిస్ట్రేషన్ మా పని కాదంటూ ఒకరినొకరు చేతులెత్తేయడంతో రిజిస్ట్రేషన్ ఆలస్యమవుతోంది. రిజిస్ట్రేషన్ అయితే తప్ప బస్సులు రోడ్డుపై ప్రయాణం సాగించలేవు. దీంతో ఎలక్ట్రిక్ బస్సులు రోడ్లపై ప్రయాణం మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది.

దూర ప్రాంతాలకే బస్సులు..

పర్యావరణ హితం కోసం ప్రారంభించనున్న ఎలక్ట్రిక్ బస్సులు నిజామాబాద్ జిల్లాలో మొదటి సారిగా డిపో-2లో ప్రారంభించనున్నారు. ఇప్పటికే డిపో-2లో 13 బస్సులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ బస్సులను సుదూర ప్రాంతాలకే మొదటగా నడపనున్నారు. సూపర్ లగ్జరీ స్థానంలో నిజామాబాద్ నుంచి జేబీఎస్ లాంటి ప్రాంతాలకు బస్సులను నడుపనున్నారు. వీటితో పాటు మరికొన్ని బస్సులు రానుండటంతో నిజామాబాద్ నుంచి వరంగల్, నిజామాబాద్ నుంచి నిర్మల్ లాంటి ప్రాంతాలకు బస్సులను నడుపనున్నారు.





- పొలంబాట, ప్రజావాణి పథకాలతో వినియోగదారుల ముందుకు..
- పారదర్శకత పాలన కోసం ఈస్టోర్, ఆన్‌లైన్ దరఖాస్తులు

వినియోగదారులకు చేరువయ్యేందుకు విద్యుత్ శాఖ వినూత్న కార్యక్రమాలు



పొలంబాటలో విద్యుత్ శాఖ ఉద్యోగులు



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఉద్యోగులు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 5: టీజీఎన్‌పీడీసీఎల్ వినూత్న కార్యక్రమాలతో వినియోగదారులకు చేరవయ్యేందుకు కృషి చేస్తోంది. నూతన సీఎండీ వరుణ్‌రెడ్డి రాకతో ఉద్యోగులను వినియోగదారులకు చేరువ చేసేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. వినియోగదారులు, రైతులు తమవద్దకు రాకుండా నేరుగా సమస్యలను పరిష్కరించే విధంగా పొలంబాట, ప్రజావాణి లాంటి కార్యక్రమాలను మొదలు పెట్టారు. ఉద్యోగులు మరింత పనిచేసేలా బెస్ట్ ఎంప్లాయిస్ అవార్డులను ప్రకటిస్తూ వారికి నూతన ఉత్తేజాన్ని ఇస్తున్నారు. నెలవారీగా ఉత్తమ ఉద్యోగులను ఎంచుకుంటూ వారికి బెస్ట్ ఎంప్లాయిస్ అవార్డులను ప్రదానం చేస్తున్నారు. గతంలో విద్యుత్ శాఖ ఉద్యోగులంటే లంచం ఇవ్వనిది పనికాదు అనే నానుడిని తీసివేస్తూ వారితో పని ఎలా చేయించుకోవాలో చేసి చూపిస్తున్నారు. లంచాలు అడిగితే టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. నిజామాబాద్ టీజీఎన్‌పీడీసీఎల్ సర్కిల్ పరిధిలో గత కొన్ని నెలలుగా ఉద్యోగులు తమ పనిని చేసుకుంటూ వాటిని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ తాము ఎంత పనిచేస్తున్నామో బయటకు తెలిసేలా ప్రచారం చేసుకుంటున్నారు. నూతన సీఎండీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం పొలంబాట, ప్రజావాణి, ఈస్టోర్, ఆన్‌లైన్ దరఖాస్తులు, ఉత్తమ ఉద్యోగి అవార్డు లాంటి కార్యక్రమాలను ప్రారంభించా రు. ప్రజావాణి కార్యక్రమాలకు కొందరు డుమ్మా కొట్టడంతో కార్యక్రమాలు అనుకున్నంత ఆశించిన స్థాయిలో జరగడం లేదు. ఉన్నతాధికారుల పర్యవేక్షణతో ఈ కార్యక్రమాలు పక్కాగా జరిగితే విద్యుత్ శాఖ వినియోగదారులకు మరింత చేరువయ్యే అవకాశం ఉంది.

పొలంబాట..

నూతన సీఎండీ వరుణ్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత రైతుల వ్యవసాయ కనెక్షన్‌ల సమస్యలు పరిష్కరించేందుకు పొలంబాట కార్యక్రమాన్ని చేపట్టారు. కొంతకాలంగా జిల్లాలో పొలంబాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతి గ్రామంలో, మండలంలో ప్రతి పొలం తిరుగుతూ రైతులకు విద్యుత్ శాఖపై అవగాహన కల్పిస్తున్నారు. కెపాసిటర్ల వల్ల రైతులకు చేకూరే లాభాలను వివరిస్తున్నారు. సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ శాఖ కార్యాలయాల్లో నూతనంగా ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహిస్తున్నారు. నిజామాబాద్ సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్‌లు, సర్కిల్ పరిధిలో, మం డల ఏడీ కార్యాలయాల్లో విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అలాగే వినియోగదారులకు కావాల్సిన విద్యుత్ సామగ్రి కావాలంటే గతంలో సంబంధిత అధికారి స్టోర్‌కు వచ్చి ఉన్నాయా లేవా అని చూసుకొని అవసరమైన సామగ్రిని తీసుకువెళ్లేవారు. ప్రస్తుతం ఈస్టోర్ విధానంతో ఆన్‌లైన్‌లో సామగ్రి ఏం కావాలో, ఉన్నాయో లేవో చూసుకునే వెసులుబాటు కల్పించింది. ఏఈ స్థాయి అధికారి సామగ్రి కోసం వచ్చి గతంలో తీసుకెళ్లేవారు. ప్రస్తుతం ఈస్టోర్ ద్వారా చూసుకోవచ్చు.

ఆన్‌లైన్ దరఖాస్తులు..

ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోగానే సంబంధిత అధికారులు దరఖాస్తును సరిచూసుకొని మీటరు గానీ, పోల్స్, ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వాల్సి ఉంటుంది.

ఉత్తమ ఉద్యోగి అవార్డు..

మూడు నెలలుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు టీజీఎన్‌పీడీసీఎల్‌లో నూతన ఉత్తేజాన్ని నింపింది. డివిజన్‌ల వారిగా, టౌన్‌ల వారీగా అవార్డులు ఇవ్వడంతో అవార్డుల కోసం ఉద్యోగులు తమ పనితనాన్ని మెరుగుపర్చుకుంటున్నారు. ప్రతి నెలా పనితనాన్ని బట్టి అవార్డులను ప్రకటించడంతో ప్రతీ రోజు తాము చేసిన పని సోషల్ మీడియాలో పోస్టు చేసుకుంటున్నారు.

వినియోగదారులకు చేరువయ్యేందుకే..

: రాపెల్లి రవీందర్, ఎస్ఈ (టీజీఎన్‌పీడీసీఎల్)



సీఎండీ ఆదేశాలతో పొలంబాట, ప్రజావాణి తదితర కార్యక్రమాలు మొదలు పెట్టాం. ప్రతినెలా విద్యుత్ శాఖలో ఉత్తమంగా పనిచేసిన ఉద్యోగులకు అవార్డులు అందజేస్తున్నాం. వినియోగదారులకు చేరువ చేసేందుకు పలు కర్యాక్రమాలు చేపడుతున్నాం.

సౌత్‌క్యాంపస్ ప్రిన్సిపాల్‌కు అవార్డు

భిక్కనూరు, సెప్టెంబరు 05: భిక్కనూరు మండలంలోని బీటీఎస్ చౌరస్తాలో గల తెలంగాణ యూనివర్సిటీ సౌత్‌క్యాంపస్ ప్రిన్సిపాల్ సుధాకర్‌గౌడ్ హైదరాబాద్‌లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదరుడు కేశవరావు, ఎమ్మెల్సీ కొదండరాం, రఘోత్తమరావునర్సిరెడ్డి చేతుల మీదుగా గురువారం అందుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యా అవార్డు అందుకోవడం సంతోషంగాఉందన్నారు. ఈ మేరకు తన గురువులకు, రిజిస్ట్రార్ యాదగిరి, సౌత్‌క్యాంపస్ అధ్యాపకులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

● నాలుగు తులాల బంగారం, నగదు అపహరణ

ఆర్మూర్‌టౌన్, సెప్టెంబరు5: మున్సిపల్ పరిధిలోని తిరుమల కాలనీలో మహేష్ ఇంట్లో గుర్తుతెలియని దొంగలు తాళం వేసిన ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. పట్టణంలోని ఓ కొరియర్‌లో పని చేస్తున్న మహేష్ కంపెనీ పనిమీద హైదరాబాద్ వెళ్ళడంతో తనతో పాటు ఉంటున్న తల్లిని మామిడిపల్లిలో అత్త ఇంటి వద్ద ఉంచారు. మరుసటి రోజు ఉదయం ఇంటికి వెళ్ళే సరికి తాళం పగులగొట్టి నాలుగు తులాల బంగారంతో పాటు కొంత నగదును గుర్తుతెలియని దొంగలు దొంగిలిచడంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో రవికుమార్ తెలిపారు.

పట్టుదలతోనే విజయాలు


● రాష్ట్ర ఉత్తమ డిపో మేనేజర్ నల్ల సాయన్న

కమ్మర్‌పల్లి, సెప్టెంబరు 5: ఎపనిలో నైన మనిషి కృష పట్టుదలతో పనిచేస్తే విజయాలు వరిస్తాయని నిజామాబాద్ 2 డిపో యూనేజర్ నల్ల సాయన్న అన్నారు. రాష్ట్ర ఉత్తమ డిపోమేనేజర్‌గా రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసి ఎండి సజ్జనార్ చేతులమీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న కమ్మర్‌పల్లి మండలం నాగాపూర్ గ్రామానికి చెందిన సాయన్నను కమ్మర్‌పల్లి లో గురువారం మండల అంబేద్కర్ సంఘ సభ్యులు ఘనంగ సన్మానించారు. ఈ సందర్భంగా సాయన్న కృషికి పలువురు అభినందించారు. ఈదేస్పూర్తితో మరిన్ని విజయాలు ఆవార్డులు సొంతం చేసుకుని ఆదర్శగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో పాలెపు నర్సయ్య, పాలెపు చిన్న గంగారాం, మాజీ ఎంపీటిసి సుధాకర్, నరేందర్, స్కురి విజయ్, రాజేశ్వర్, తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

నవీపేట,సెప్టెంబరు 5: మండలంలోని నాళేశ్వర్‌కు చెందిన సాయికుమార్ సెల్‌ఫోన్ పోగొట్టుకోగా సంబంధిత సెల్‌ఫోన్‌ను గురువారం ఎస్‌ఐ వినయ్ బాధితుడికి అప్పగించారు. గత జూలై 27న నాళేశ్వర్ నుండి తుంగినికి వెళ్తుండగా మార్గమధ్యంలో 18వేల రూపాయల సెల్‌ఫోన్ పడిపోయింది. సెల్‌ఫోన్ నందిపేట మండలం తల్వేదకు చెందిన వ్యక్తికి లభించగా దానిని అతడు సిమ్ వేసుకుని వాడుకుంటున్నాడు. సెల్‌ఫోన్ పోగొట్టుకున్న విషయంపై బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సంబంధిత ఫోన్ గురువారం లభ్యమైనట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.





కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారిణి బదిలీ



కేజీబీవీ ప్రత్యేక అధికారిణి రాణిని సన్మానిస్తున్న సిబ్బంది

నవీపేట,సెప్టెంబరు 5: మండలంలోని మోకన్‌పల్లి కస్తూర్బా బాలికల పాఠశాల ప్రత్యేక అధికారిణి రాణి బదిలీ అయ్యారు. గత 11సంవత్సరాలుగా మోకన్‌పల్లి కస్తూర్బా బాలికల పాఠశాల ప్రత్యేక అధికారిగా పని చేస్తున్న ఆమె నిజామాబాద్ సౌత్ కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారిగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో బదిలీపై వెళ్తున్న రాణిని ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినులు ఘనంగా సన్మానించారు.

ఎల్‌ఆర్‌ఎస్ ప్రొసీడింగ్ కాపీ అందజేత

ఆర్మూర్‌టౌన్, సెప్టెంబరు5: మున్సిపల్ పరిధిలోని 24వార్డులో ఎల్‌ఆర్‌ఎస్ ప్రొసిడింగ్ కాపీని గురువారం మున్సిపల్ కమిషనర్ రాజు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ పథకాన్ని క్రమబద్ధీకరించడంతో గతంలో ఎల్‌ఆర్‌ఎస్‌లో దరఖాస్తు చేసుకున్న బి.సాయిరెడ్డికి చెందిన స్థలాన్ని పరిశీలించిన అధికారులు ఆయనకు ప్రొసిడింగ్ కాపీని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఆకుల రాము, మున్సిపల్ కమిషనర్ రాజు, టీపీవో ఆంజనేయులు, అయ్యప్ప శ్రీనివాస్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

● కామారెడ్డి మున్సిపల్ ఎదుట నిరసన, దిష్టిబొమ్మ దహనం

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 05: కోమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్‌లో ఆదివాసీ బిడ్డపై అత్యాచారం చేసిన వ్యక్తిని వెంటనే బహిరంగ ఉరి తీయాలని భారతీయ జనతా మహిళా, గిరిజన మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కామారెడ్డిలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట గల అంబేద్కర్ విగ్రమాం ఎదుట భారతీయ జనతా మహి ళా గిరిజన మోర్చా ఆధ్వర్యంలో నిరసన చేపట్టి బస్టాండ్ ప్రాంతంలో నిందితుడి దిష్టిబొమ్మను దహనం చేవారు. ఈ సందర్భంగా గిరిజన మోర్చా అధ్యక్షుడు నవీన్‌నాయక్, మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత మాట్లాడుతూ ఆదివాసీ బిడ్డపై అత్యాఆరం జరిగి ఇన్ని రోజులవుతున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నిరెత్తిన్నట్లు వ్యహరిస్తుందని, తెలంగాణలో ఆదివాసీ మహిళలకు రక్షణ లేకుండాపోయిందన్నారు. ఆదివాసి బిడ్డపై అత్యాచారం చ ఏసిన మద్దుమ్‌ను వెంటనే బహిరంగంగా ఉరితీయాలని,బాధిత ఆదివాసి బిడ్డకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని యెడల పెద్దఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

● ఏసీపీ బస్వారెడ్డి



శాంతికమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ బస్వారెడ్డి

ఆర్మూర్‌టౌన్, సెప్టెంబరు5: పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని ఏసీపీ బస్వారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని క్షత్రీయ పంక్షన్‌హాల్‌లో డివిజన్‌స్థాయి శాంతియుత కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే పండగలను కులమతాలకు అతీతంగా జరుపుకోవాలని, వినాయక ఉత్సవాల్లో అందరు కలిసి మెలిసి సంతోషంగా నిర్వహించుకోవాలని, సోషల్ మీడియాలో వచ్చే అనవసరపు వద్దంతులను నమ్మవద్దని ఆయన అన్నారు. 11రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం చేసుకోవాలని ఆయన సూచించారు. వినాయక మండపాల నిర్వాహకులు తమ వివరాలను స్థానిక స్టేషన్‌లో ఇవ్వాలని ప్రభుత్వం ఉచిత కరెంటు సరఫరా ఇస్తుంటి ఏలాంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరంలేదని, నిమజ్జన ప్రదేశాల్లో విద్యుత్, తాగునీటిని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజాగౌడ్, మున్సిపల్ కమిషనర్ రాజు, మున్సిపల్ వైస్‌చైర్మన్ మున్న, ఎస్‌హెచ్‌వో రవికుమార్, శ్రీధర్‌రెడ్డి, ట్రాన్స్‌కో డీఈ హరిచంద్, ఏడీఈ శ్రీధర్, రాజేశ్వర్, ఏఈ అశ్రితరెడ్డి, తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్‌లో ఆరోగ్య శిబిరం

మోర్తాడ్, సెప్టెంబరు 5: మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం వృద్ధులకు ఆరోగ్యశిబిరాన్ని నిర్వహించారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వృద్దాప్య వైద్యశిబిరాన్ని స్థానిక గ్రామాభివృద్ధి. కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. వృద్దుల్లో సాధారణ అనారోగ్య సమస్యలు, వాటి నివారణ చర్యల గురించి వివరించారు. మెదడు, వెన్నుముక, నరాల సమస్యలు, కంటి సంబంధిత సమస్యలు, వీనికిడి సంబంధిత సమస్యలు, దగ్గు, దమ్ము, ఇతర సమస్యల గురించి డాక్టర్ రాఘవేంద్ర, జిల్లా ప్రోగ్రాం అధికారి వందన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది గౌతమ్‌రాజ, ఎంపీ సంజీవ్, ఆశవర్కర్‌లు పాల్గొన్నారు.

జాన్కంపేట్‌లో సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం

వేల్పూర్, సెప్టెంబరు 5: వేల్పూర్ మండలం జాన్కంపేట్ గ్రామం లో గురువారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఏడుగురు లబ్ధిదారులు గత కొన్నేళ్ళ క్రితం వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో ఆసుపత్రిల్లో చికిత్స చేయించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చికిత్స ఖర్చుల నిమిత్తం ఏడుగురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కు లను ప్రజాప్రతినిధులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీలకు చెందిన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మండపాలకు బయలు దేరిన గణనాథులు

పెర్కిట్, సెప్టెంబరు 5: గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణనాథులు మండపాలకు బయలుదేరాయి. శనివారం వినాయక చవితి పురస్కరించుకొని ఆర్మూర్ పట్టణంలోని మండపాలకు గణనా థుల విగ్రహాలను నిర్వాహకులు తీసుకువస్తున్నారు. పట్టణంలోని గణ పతి విగ్రహాల తయారీ స్థలం వద్ద విగ్రహల తరలింపు కోలహలంగా మారింది.

నేడు అర్గుల్‌లో వారసంత ప్రారంభం

జక్రాన్‌పల్లి, సెప్టెంబరు5: మండలంలోని అర్గుల్ గ్రామంలో శుక్రవారం వారసంత ప్రారంభిస్తున్నట్టు వీడీసీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, క్యాషియర్ అల్లూరి బాస్కర్‌రెడ్డి తెలిపారు. నూతనంగా ప్రారంభిస్తున్న ఈ వారసంతను అర్గుల్ గ్రామస్థులతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.







ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం


విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్


నలంద పాఠశాలలో టీచర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు


టీచర్లకు పువ్వులు ఇస్తూ శుభాకాంక్షలు చెబుతున్న మహిళా కండక్టర్లు

మాక్లూర్, సెప్టెంబరు 5: ప్రతీ విద్యార్థి చదువులో ముందుకు కొనసాగుతూ మాజీరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్ కోరారు. గురువారం మండలంలోని మానిక్‌భండార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో రాజగంగారెడ్డి, కార్పొరేటర్ రాజాసింగ్, వీడీసీచైర్మన్ వినోద్, దయా నంద్‌రెడ్డి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

రుద్రూరు : మండలంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమాలలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెర్కిట్ : పట్టణంలోని మమామిడిపల్లి నలంద పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులకు టీచర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల యాజమాన్యం ప్రసాద, సాగర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు. జెంటిల్‌కిడ్స్ పాఠశాల, మామిడిపల్లిలోని అక్స్‌ఫర్డ్ పాఠశాలలో కరస్పాండెంట్ కె.గణేష్, పరిపాలన అధికారి పద్మ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణుప్రసాద్ విద్యార్థులు పాల్గొ న్నారు. మహిళ కండక్టర్‌లు పాఠశాల టీచర్‌లకు పువ్వులను అందిస్తూ టీచర్స్‌డే శుభాకంక్షలు తెలిపారు. డిపో మేనేజర్ రవికుమార్, ట్రాఫిక్ అధికారి పారు పాల్గొ న్నారు.

బోధన్‌టౌన్: విద్య నేటి తరంలో చాలా విలువైనదని వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ శాంతిశ్రీ అన్నారు. వివేకానంద పాఠశాల, ఉషోదయ మహిళ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ కొత్త రవీందర్ గుప్తా, మహజన్ రాణి, రిటైర్డ్ ఉపాధ్యాయులు పబ్బ మురళి, డాక్టర్ సూర్యరావు, గజానంద్, తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి: కోటగిరి, పొతంగల్ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పోచీరాం, మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్, విండో అధ్యక్షులు కూచిసిద్దు, మాజీ ఎంపీటీసీ మనోహర్, గురునాథ్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి : నడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో పంచాయతీ ఈవో నిట్టు కిషన్‌రావు, కారోబార్‌లు రాము, సంతోశ్, ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి మెమొంటోలను అందజేశారు. సన్మానం పొందిన ఉపాధ్యాయులు దేశ్‌పాండే సురేశ్, విజయజ్యోతి, వెంకటరమణి, బాలమని, దీప, శోభ ఉన్నారు. సుద్దపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వీడీసీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఏడో పోలీస్ బెటాలియన్ పక్కన గల విక్టరి పాఠశాలలో బోధన చేసే 40మంది అధ్యాపకులకు, ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని కరస్పాండెంట్ సుజసురేశ్ సన్మానించి 40మందికి కుక్కర్లు అందజేశారు. తెలంగాణ విశ్వవిద్యాలయం సౌత్‌క్యాంపస్ ప్రిన్సిపాల్ డా. ఆర్. సుధాకర్ గౌడ్ హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో గురువారం రాత్రి గురుపూజ్యోత్సవమి సందర్భంగా తెలంగాణ డిప్యూటీ సీఎం, ప్రభుత్వ సలహదారుడు కేకే, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ల చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుడి అవార్డు అందుకున్నాడు మండల విద్యావనరుల కేంద్రంలో గురవారం మండల ప్రత్యేక అధికారి యోహన్ ఎంపీవో శ్రీనివాస్ గౌడ్, డీఎంహెచ్‌వో ఏవో సునీల్‌కుమార్, ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు.

ఎడపల్లి : విద్యార్థులు తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. మండల కేంద్రంలోని శ్రీ మాధవి పాఠశాల విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణ గురించి వివరించారు.

ముప్కాల్ : కళాశాల ప్రిన్సిపాల్ రఫీయొద్దిన్ అస్లం అధ్యాపకులను శాలువాతో సన్మానించారు. అనంతరం కళాశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబరిచి విద్యార్థులను అభినందించారు. ముప్కాల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో బీజేపీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు, ప్రస్తుత ఉపాధ్యాయులను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు దన్‌పాల్, గోపినాథ్, పుష్పనాథ్, ధర్మపురి, బీజేపీ పార్టీ రాష్ట్ర బీజేవైఎం ఉపాధ్యక్షుడు నాయకుడు సంతోష్, కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు ముస్కునర్సయ్య, దినేష్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెంజల్ : సమాజంలో గురువుల కృషి వలనే విద్యార్థుల భవిష్యత్తు బంగారుమయమవుతుందని విద్యార్థులకు గురువులే మార్గదర్శకులని మండల నోడల్ అధికారి అంజనేయులు అన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు సోమలింగం, కిషోర్ కుమార్, పీడీ కృష్ణమూర్తి, గంగాధర్, అరుణ్ పాల్గొన్నారు.

ఎడపల్లి : మండల కేంద్రంలోని శ్రీ మాధవి పాఠశాల విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణ గురించి వివరిస్తూ ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. రాధకృష్ణ జీవనతరంగాల అనే పుస్తకాన్ని ఆవిష్కరించి 45 మంది ఉపాధ్యాయులను పట్టుశాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

మోర్తాడ్ : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో, డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మర్రిపల్లి భూపతి డాక్టర్ రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో లెక్చరర్‌లు రవీందర్, అర్చన, రాజయ్య, దశరథ, అవంతి, అశోక్, పద్మ, స్రవంతి, పూజ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌రూరల్: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎంపికైన మండల ఉత్తమ ఉపాధ్యాయులను ఆర్మూర్‌లో విద్యశాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో రాజ గంగారాం మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అవార్డులతో బాధ్యత పెరుగుతుందన్నారు. ఆర్మూర్ మండలం ఫత్తేపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎన్‌డీసీసీబీ బ్యాంకు రాజారాంనగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులను విద్యార్థులు పూలమాలలు, శాలువతో సత్కరించారు. జక్రాన్‌పల్లిలో ఉపాధ్యాయులను అర్గుల్ సింగిల్‌విండో చైర్మన్ ఆర్మూర్ గంగారెడ్డి శాలువ, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వివిధ గ్రామాల వీడీసీసభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెండోర: మండలంలోని పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుస్సాపూర్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల హెచ్‌ఎం శమంత సర్వపల్లి రాధకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు.

భీమ్‌గల్ : పట్టణ కేంద్రంలోని లిటిల్‌ఫ్లవర్; శ్రీసరస్వతి విద్యామందిర్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకున్నారు. జూనియర్ విద్యార్థులకు పాఠాలు బోధించారు.


ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం


బోధన్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సభ్యులు


నడిపల్లిలో ఉపాధ్యాయులకు సన్మానం

దేగాం పీహెచ్‌సీ తనిఖీ

ఆర్మూర్‌రూరల్, సెప్టెంబరు 5: ఆలూర్ మండలంలోని దేగాం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని గురువారం డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రాజశ్రీ తనిఖీ చేశారు. రోజు ఎంతమంది వస్తున్నారు, సౌకర్యాలు ఏలా ఉన్నా యి అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రిజిష్టర్‌లను ఆమె పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణలో మరో వాహనం నిర్మించాలని గ్రామస్థులు డీఎంఅండ్‌హెచ్‌వోకు వివరించారు. మొదటిసారి ఆసుపత్రికి వచ్చిన డీఎంఅండ్‌హెచ్‌వోను గ్రామస్థులు సన్మానించారు. కార్యక్రమంలో వైద్యులు నాగరాజు, దినేష్, బండారి యాదగిరి, మాజీసర్పంచ్ గడ్డం గంగారెడ్డి, పవన్‌రెడ్డి, శ్రీనివాస్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలి

వేల్పూర్, సెప్టెంబరు 5 : గణేష్ ఉత్సవాల సందర్భంగా వేల్పూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న గణేష్ విగ్రహాల ప్రతిమల, మండల అనుమతి కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించి సమాచారం అందించాలని ఎస్సై నాగనాథ్ తెలిపారు. ఉత్సవాల సందర్భంగా మండలపాల నిర్వాహకులు సమన్వయం పాటిస్తూ అధికారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఎస్సై అన్నారు.

కోడి కోసం కొట్లాటే.. ప్రాణం తీసింది ?

● పోలీసుల అదుపులో అనుమానాస్పద వ్యక్తులు

డిచ్‌పల్లి, సెప్టెంబరు 5 : వారం రోజుల కిత్రం డిచ్‌పల్లి మండలం ఘన్‌పూర్ స్వాగతతోరణం వద్ద జరిగిన యువకుడి హత్య విషయంలో కొత్త విషయాలు బయటికివస్తున్నాయి. ఈ కేసు దర్యాప్తులో సీఐ మల్లేశ్ ఆధ్వర్యంలో పోలీసులు విచారణ వేగవంతం చేశారు. ఈ హత్యకు కారణంగా భావిస్తున్న ఇస్లాంపూర కాలనీకి పలువురు అనుమానాస్పద యువకులను గురువారం డిచ్‌పల్లి ఠాణాలో విచారణ చేసినట్లు తెలిసింది. హత్య జరిగిన ప్రాంతంలో చికెన్ దుకాణం ఉంది. ఆ దుకాణంలోని కోడి విషయంలో ఘర్షణ జరుగగా ఆగ్రహంతో యువకులు కృష్ణను అక్కడే ఉన్న బండరాయి తలపై కొట్టి , పదునైన ఆయుదం కత్తితో పొడిచి హత్యచేసినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రెండు, మూడురోజుల్లో కేసు దర్యాప్తు పూర్తిస్థాయిలో కానుంది.

విద్యార్థులకు కంటి పరీక్షలు

జక్రాన్‌పల్లి, సెప్టెంబరు5: మండలంలోని జక్రాన్‌పల్లిలో గల ఆదర్శ పాఠశాలలో గురువారం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రొగ్రాం, బ్లైడ్ ప్లైట్ లెస్ కంట్రోల్‌లో భాగంగా రాష్ట్రీయ భారత్ స్వస్రియ బృందం అధికారులు సందర్శించారు. అనంతరం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోబిన, ఫార్మసిస్ట్ రజనీ, అప్తాలిక్ అధికారి భుజంగారెడ్డి, ఎఎన్‌ఎంలు, ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రెడ్డి, ఎఎన్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలీసులను దూషించిన యువకుడి రిమాండ్

గాంధారి, సెప్టెంబరు 05: పోలీసులను దూషించిన గాంధారి మండలంలోని కాటేవాడి తండాకు చెందిన బానోత్ రాజేష్‌పై కేసు నమోదు చేసి గురువారం రిమాండ్ చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. గత శనివారం రాత్రి తహసీల్దార్ కార్యాలయం సమీపంలో తన బైక్‌పై బానోత్ రాజేష్ అతివేగంగా వెళ్లాడు. మండలంలోని పెద్దగుజ్జుల్ తండాకు చెందిన కన్నేరామ్ మెల్లగా వెళ్లవచ్చు కదా అని చెప్పగా ఆగ్రహించిన రాజేష్ కన్నేరాంపై దాడి చేసి అతడి బైక్‌ను ధ్వంసం చేశాడు. ఈ మేరకు కన్నేరాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని, ఇదే సమయంలో తాగిన మైకంలో పోలీసుస్టేషన్‌కు వచ్చిన రాజేష్ పోలీసు సిబ్బందిని దూషించడంతో పాటుగా పోలీసుస్టేషన్లలోని వస్తువులను చిందరవందరగా పడేశాడని, అడ్డువచ్చిన సిబ్బందిపై దాడికి యత్నించాడని అన్నారు. ఏఎస్సై గంగారాం ఫిర్యాదు మేరు కేసు నమోదు చేసి జుడిషియల్ రిమాండ్‌కు తరలించారు.

పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలి

● ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి


రహదారిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే


ముప్కాల్, సెప్టెంబరు5: పంటలకు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదక పంపాలని అధికారులకు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదేశించారు. గురువారం బాల్కొండ మండల కేంద్రంలోని రెవెన్యూ శాఖ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నియోజకవర్గంలో పరిస్థితి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్డీవో రాజాగౌడ్, ఏడీఏ శ్రీనివాస్, రాజు పలు మండలాల తహసీల్దార్‌లు, ఇరిగేషన్ డీఈ సురేష్, ఏఈలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగిపోయిన రహదారులను బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గురువారం సందర్శించి పరిశీలించారు. మండంలోనా కోనాసమందర్ నుండి అమీర్ నగర్ వెల్లే రహదారి కోతకుగురికాగా సందర్శించి పరిశీలించిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి రహదారి మరమ్మత్తులకు కావలసిన అంచనాలు సిద్దంచేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపాలని అక్కడే ఉన్న పంచాయితీరాజ్ అధికారులను ఆదేశించారు. కాగా కమ్మర్‌పల్లి నుంఇ ఉప్లూర్ గ్రామానికి వెల్లే ప్రధన రహదారి వరద కాలువవద్ద కల్వర్ట్‌కు రెండు పక్కల మట్టి కొట్టుకుపోయి ప్రమాదభరితంగా గుంత ఏర్పడడంతో పరిశీలించిన ప్రశాంత్ రెడ్డి ఆర్‌అండ్‌బి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి మరమ్మతులకు అదేశించారు.

ఏర్గట్ల : మండలంలోని తాళ్ళరాంపూర్ గ్రామానికి చెందిన అశోక్ యాదవ్ తల్లి భూమవ్వ ఇటీవలె మృతి చెందగా గురువారం బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎనుగందుల రాజాపూర్ణానందం, మాజీ ఎంపిపి కొలిప్యాక ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ భీమనాతి భానుప్రసాద్, నాయకులు నాగుపల్లి అంజిరెడ్డి, బోనగిరి రమేష్, రొక్కెడ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మెండోర: మండలంలో గ్రామాల్లో విషజ్వ రాలు ప్రబలుతుండడంతో వైద్యాధికారులతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరా తీశారు. మండలంలో ప్రభుత్వ వైద్యాధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఎప్ప టికప్పుడు వైద్యులు అందుబాటులో ఉండి ప్రజ లకు చికిత్స అందించాలని సూచించారు. మెండోర గ్రామంలో డాక్టర్ ప్రణయ వైద్యశి బిరంలో ఏర్పాటుచేసి హెల్త్ క్యాంప్ నిర్వహించారు.

నీట మునిగిన పంటల పరిశీలన


నీట మునిగిన పంటలను పరిశీలిస్తున్న నాయకులు

రెంజల్, సెప్టెంబరు 5: గత ఐదు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన పంటలను మాజీమంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండల అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు కందకుర్తి, నీలా, పేపర్‌మిల్ గ్రామాలలో నీట మునిగిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మొబిన్ ఖాన్ మాట్లాడుతూ ఎడ తెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు కందకుర్తి, నీలా, పేపర్‌మిల్ గ్రామాలలో నీట మునిగిన పంటలను నీటిని తొలగించేందుకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి హుటహుటిన కందకుర్తి గోదావరి వాటర్ లెవల్‌ను కిందికి వదలడంతో రైతులు ఊపిరిపీల్చుకున్నారు. రైతుల పరిస్థితి అర్థం చేసుకున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నీటిని కిందికి వదలడంతో నీట మునిగిన పంటలు నష్టం వాటిల్లకుండా చూడడంతో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పనితీరుపట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతుల కష్టాలు తెలిసిన రైతుల కోసం పరితమించే సుదర్శన్ రెడ్డి వెంటే ఉంటారని కొనియాడారు. గోదావరి నీటి మట్టం తగ్గడంతో పంటల్లోకి వెళ్లిన నీరు తొలగిపోవడంతో పంట నష్టం వాటిల్లకుండా జరిగిందని దీని ద్వారా రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ అలీం అహ్మద్, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, వ్యవసాయ అధికారి లక్ష్మికాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జావీదోద్దీన్, గయాస్, కలీం బేగ్, గంగాకిషన్, సాయిబాబా గౌడ్, ఎంఎల్ రాజు, రవి, నర్సయ్య, రాంచందర్ పాల్గొన్నారు.

డంపింగ్ యార్డును వినియోగంలోకి తేవాలి

● జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్


డంపింగ్ యార్డును పరిశీలించిన అదనపు కలెక్టర్ అంకిత్

ఎడపల్లి, సెప్టెంబర్ 05 : ఎడపల్లి మండలకేంద్రంలో రూర్బన్ పథకంలో భాగంగా నిర్మించి పూర్తిచేసిన మాడ్రన్ డంపింగ్ యార్డును వినియోగంలోకి తేవాలని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ అన్నారు. గురువారం ఎడపల్లి మండల కేంద్రంలో ఉన్న మాడ్రన్ డంపింగ్ యార్డును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఇప్పటి వరకు మాడ్రన్ డంపింగ్ యార్డును వినియోగించకున్నా ఎందుకు పాడైందని వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే మాడ్రన్ డంపింగ్ యార్డును వినియోగంలోకి తేవాలని, దానికి కావలసిన చెత్తను మండలంలోని వివిధ గ్రామాల్లో సేకరించాలన్నారు. అదేవిధంగా వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, గ్రామాలలో చెత్త చెదారం లేకుండా చర్యలు తీసుకుని, దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయాలని, బ్లీచింగ్ పౌడర్‌ను అందుబాటులో ఉంచుకుని తాగు నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.

కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా గ్రామీణాభివృద్ది పీడీ సాయాగౌడ్, ఎంపీడీఓ శంకర్, ఎంపీఓ మన్‌మోహన్ శర్మ, ఉపాధి హామీ ఏపీవో శ్రీవాణి, ఐకేపీ ఏపీఎం సాయిలు, పంచాయితీ కార్యదర్శి నాగరాజు గౌడ్, క్షేత్ర సహాయకురాలు సుచరిత, మహిళా సంఘం సభ్యులు, పంచాయితీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

బోధన్ సబ్‌కలెక్టర్‌గా వికాస్ బాధ్యతల స్వీకరణ


సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు చేపడుతున్న వికాస్

బోధన్ రూరల్, సెప్టెంబరు 5: బోధన్ సబ్‌కలెక్టర్‌గా వికాస్ మహతో గురువారం బాధ్యతలు స్వీకరించారు. జార్ఖండ్‌కు చెందిన వికాస్ మహతో 2022బ్యాచ్‌లో ఐఏఎస్ విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో అసిస్టెంట్ ట్రైనీగా విధులు నిర్వహించానని, అనంతరం ఢిల్లీలో గిరిజన సంక్షేమ శాఖలో విధులు నిర్వహించామన్నారు. బోదన్‌లో మొదటిసారిగా సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించానన్నారు. బోధన్ ఆర్డీవోగా బదిలీ అయిన అంబాదాస్ రాజేశ్వర్ నుండి సబ్ కలెక్టర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయ సిబ్బందితో పాటు తహసీల్దార్ విఠల్‌లతో ఆయా మండలాల అధికారులు సబ్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

రామడుగు ప్రాజెక్టుకు మరమ్మతు చేయాలని వినతి

జక్రాన్‌పల్లి, సెప్టెంబరు 5: రామడుగు ప్రాజెక్టు ద్వారా కలిగోట్ గ్రామంలో చెరువులను నింపి ఎడమ కాలువ మరమ్మతు పనులు చేయించాలని కలిగోట్ వీడీసీ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని కలిసి విన్నవించారు. గురువారం నిజామాబాద్‌రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని కలిగోట్ వీడీసీసభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని, రామడుగు ప్రాజెక్టు ద్వారా కలిగోట్ గ్రామంలో చెరువులను నింపే ఎడమ కాలువ మరమ్మతు పనులు చేయిస్తామని భరోసా ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరాజుల గంగాధర్, మాజీసర్పంచ్ తలారి గంగాధర్, మాజీఉపసర్పంచ్ శ్రీనివాస్, పెద్దభోజన్న, వీడీసీసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌కు చేరిన హిందూ రాష్ట్ర యాత్ర

ఆర్మూర్‌రూరల్, సెప్టెంబరు 5: హరిద్వార్ నుంచి రామేశ్వరం వరకు హిందూ రాష్ట్రయాత్ర గురువారం ఆర్మూర్‌కు చేరుకుంది. చేపూర్‌లోని క్షత్రీయ ఇంజనీరింగ్ కళాశాలలో హిందూ రాష్ట్ర యాత్ర కవి సింగ్ బృందం కొద్దిసేపు ఆగారు. జులై 9న హరిద్వార్‌లో ప్రారం భించిన ఈ యాత్ర రామేశ్వరం వరకు కొనసాగనుంది. హిందూవులలో ఐక్యమత్యం పెంపొందించడానికి ఈ యాత్ర చేపట్టినట్టు ఆమె తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత, కళాశాల కార్యదర్శి అల్జాపూర్ దేవేందర్ పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో రెండు రోజుల జైలు

బోధన్‌రూరల్, సెప్టెంబరు 5: బోధన్ పట్టణంలో మద్యం తాగి వాహనం నడిపించిన వ్యక్తిని పట్టణ సీఐ వెంకట్ నారాయణ గురువారం కోర్టులో హజరుపర్చగా న్యాయమూర్తి మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమాన విధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి ప్రజలు వాహనాలు నడపవద్దన్నారు. ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

కంటి అద్దాల పంపిణీ

కోటగిరి, సెప్టెంబరు 5: మండల కేంద్రంలో గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్, రవి యువసేన ఆధ్వర్యంలో కంటి అద్దాలను పంపిణీ చేశారు. 15 రోజుల క్రితం బీడీ కార్ఖానాలో 100మంది మహిళలకు కంటి పరీక్షలు నిర్వహించగా 22మందికి కంటి అద్దాలు అవసరం ఉన్నట్లు కంటి వైద్యులు నిర్ధారించారు. యువసేన ఆధ్వర్యంలో 22 మందికి సుమారు 10 వేల రూపాయల విలువ చేసే కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ నాయకులు హన్మంత్ రావు, రవి, సంతోష్, అరుణ్ గౌడ్, గాండ్ల శ్రీను, శ్రీకాంత్, యోగేష్, వినోద్, ఉమాకాంత్, మహిళ యూనియన్ నాయకులు శకుంతల, కళావతి తదితరులు పాల్గొన్నారు.

మహతి ఆశ్రమాన్ని సందర్శించిన విద్యార్థులు

ముప్కాల్, సెప్టెంబరు 5 : మండల కేంద్రంలోని మహతి ఆశ్రమంలోని 37 మంది అనాథ పిల్లలకు గురువారం కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు వారికి నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయకర్తన్, పాఠశాల పర్యవేక్షకుడు రాజేందర్, మహతి ఆశ్రమ అధ్యక్షుడు డి.నిర్మల, సంయుక్తకార్యదర్శి నరేష్‌కుమార్, కోశాధికారి స్వరూప, సిబ్బంది సవిత, సుబాషిణి, గంగోత్రి, తదితరులు పాల్గొన్నారు.

కొర్లకుంట తూము మరమ్మతులు చేయాలని వినతి

డిచ్‌పల్లి, సెప్టెంబరు 5: మండలంలోని కోరట్‌పల్లి శివారులో గల కోర్ల కుంట చెరువు తూమును మరమ్మతులు చేసి చివరి ఆయకట్టుకు సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామ కాంగ్రెస్ నాయ కులు, వీడీసీ సభ్యులు రూరల్ ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తూము మరమ్మ తులు వెంటనే చేపడుతామని హమీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో జహుర్,నవీన్ రెడ్డి, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ పండుగ వేడుకలు

భీమ్‌గల్, సెప్టెంబరు 5: ఆల్ ఇండియా బంజార సేవ సంఘం ఆధ్వర్యంలో గురువారం తీజ్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో బంజార భవన్ నుంచి 18తాండాల గిరిజనులు బస్టాండ్ మీదుగా మొగిలిచెరువు వరకు ర్యాలీ నిర్వహించారు. మహిళలు గిరిజన సాంప్రదాయ దుస్తులు ధరించి ఆటపాటలతో నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజార సేవ సంఘం అధ్యక్షుడు శర్మనాయక్, కార్యనిర్వహక అధ్యక్షుడు గోపాల్‌నాయక్, మాజీఎంపీపీ తుక్కాజీ నాయక్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ నూతన కమిటీ ఎన్నిక

భీమ్‌గల్, సెప్టెంబరు5: మండల పీఆర్‌టీయు నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎడ్ల శేఖర్, ప్రధాన కార్యదర్శిగా దయాకర్, అసోసియేట్ అభ్యర్థిగా రవీందర్, కార్యదర్శిగా శ్రీనివాస్, మహిళ ఉపాధ్యక్షురాలిగా సుమలత, మహిళ కార్యదర్శిగా రాధికను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయు జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి వెంకటేష్‌గౌడ్, ఎన్నికల అధికారిగా ప్రవీన్‌రెడ్డిలు హాజరయ్యారు.

యుద్ధప్రాతిపదికన నాగారం బ్రిడ్జి పనులు

లింగంపేట, సెప్టెంబర్ 5 : మండలంలోని నాగారం పెద్దవాగు బ్రిడ్జి పనులు యుద్ధ ప్రాతిపాదికన ప్రారంభమయ్యాయి. కోర్పోల్, నాగారం, బాణాపూర్, బాయంపల్లితో పాటు లింగంపేట-గాంధారి వెళ్లే ప్రయాణికులు లింగంపేటకు రావాలంటే దూర ప్రయాణం చేయల్సి వస్తుందని ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడతూ కాంగ్రెస్ నాయకులకు తెలియజేయడంతో మండల పార్టీ అధ్యక్షుడు నారాగౌడ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా పనులు చేపట్టలని ఆయన ఆదేశించడంతో గురువారం తహసీల్దార్ నరెందర్, ఎంపీడీవో నరేష్‌తో పాటు అధికారులు కాంగ్రెస్ నాయకులు వెళ్లి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజు, ప్రసాద్‌గౌడ్, కిరణ్, లింగంలతో పాటు నాయకులు ఉన్నారు.

డీజే పెడితే కఠిన చర్యలు తప్పవు

భిక్కనూరు, సెప్టెంబరు 05 : వినాయక ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాల నిర్వాహకులు డీజేలు పెడితే కఠినచర్యలు తప్పవని భిక్కనూరు ఎస్సై సాయికుమార్ హెచ్చరించారు. గురువారం భిక్కనూరు మండలంలోని అంతంపల్లి గ్రామంలో డీజేను ఏర్పాటు చేయగా పోలీసులు డీజే సౌండ్స్‌ను, వాహనాన్ని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో డీజేకు అనుమతి లేదని, ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా పెడితే కఠినచర్యలు తతప్పవన్నారు. జంగంపల్లిలో నిర్వాహకులు డీజే పెట్టగా వాహనాన్ని సీజ్ చేసి, నిర్వాహకులపై కేసు నమోదు చేశారు.



చందా అందజేస్తున్న ధన్‌పాల్

హిందూ ధర్మ సంస్కృతి అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే

పెద్దబజార్, సెప్టెంబరు 5: హిందూ ధర్మ సంస్కృతీ, సంప్రదాయాల అభివృద్ధే నా లక్ష్యం అని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. గురువారం ఆయన నివాసంలో ధన్‌పాల్ లక్ష్మీబాయి-విఠల్ గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగర గణేష్ మండపాల కమిటీ సభ్యులకు ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ ధర్మం సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడటంతో పాటు హిందువులలో ఐక్యమత్యం పెంపొందించేందుకు ఆంగ్లేయుల కాలంలో లోకమాన్య బాలగంగాధర్ తిలక్ ప్రారంభించిన గణపతి నవరాత్రి ఉత్సవాలను నేడు భారతదేశంలోని నలుమూలల కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చిన్న పెద్ద అందరూ కలిసి కట్టుగా భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రులు జరుపుకుంటున్నారని అన్నారు. బాలగంగాధర్‌ను ఆదర్శంగా తీసుకొని నగరంలో గత పదేళ్ల నుంచి ఈ కార్యక్రమాన్ని తన ట్రస్ట్ ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. గణేష్ మండపాలకు సహకారం అందించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు సాధ్యమైనంతవరకు మండపాల నిర్వహకులు మట్టిగణపతులు ప్రతిష్ఠించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నగరేశ్వర ఆలయంలో గణేష్ ఉత్సవాలు

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 5: నగరంలోని రానాగల్లిలోగల వైశ్యరత్న గణేష్ మండలి ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీ నుంచి 101వ గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు రమేష్‌గుప్త తెలిపారు. ఆలయ ప్రాంగణంలో గురువారం గణేష్ ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతియేటా నిర్వహిస్తున్నట్లుగానే ఈ సంవత్సరం 101 వార్షికోత్సవ నవరాత్రి ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, రాజేంద్రగుప్త, వీరేందర్‌గుప్త, సంతోష్, అర్చకులు చంద్రశేఖర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

సిరికొండ సెప్టెంబరు 5: సమాజం అభివృద్ధి చెందాలంటే విద్య, వైద్యాన్ని ఉచితంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సిరికొండలో నిర్వహించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో విద్యాశాఖ ఎంపిక చేసిన 14 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే సన్మానించారు. సమావేశంలో తహసీల్దార్ రవీందర్‌రావు, ఎంపీడీవో తారచంద్, ఎంఈవో శ్రీనివాస్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్వర్టులు, వంతెనల నిర్మాణానికి ప్రాధాన్యం

సిరికొండ సెప్టెంబరు 5: లో లెవల్‌లో ఉన్న కల్వర్టులు, వంతెనల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తామని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మూడు రోజుల పాటు ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు మండలంలో దెబ్బతిన్న, రోడ్లు, కల్వర్టులు, వంతెనలను, విద్యుత్ కేంద్రాన్ని, పంటలను గురువారం పరిశీలించారు. కొండూర్, సిరికొండ, మైలారం, రామడుగు, పాకాల, తూంపల్లి, కొండపూర్, గడ్డమీది తండా, మెట్టుమర్రి, ముషీర్‌నగర్ గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించారు. ఎమ్మెల్యే వెంట తహసీల్దార్ రవీందర్ రావు, పంచాయతీ రాజ్ డీఈ అహ్మద్ హుస్సేన్, నీటిపారుదల శాఖ ఏఈ సాయినాథ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అర్షద్, ట్రాన్స్‌కో ఏఈలు చంద్రశేఖర్, శివ, సిరికొండ పీఏసీఎస్ అధ్యక్షుడు చెల్లెం గంగాధర్, మాజీ జడ్పీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ప్రమాదవశాత్తు రైతు మృతి

డిచ్‌పల్లి, సెప్టెంబరు 5: డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బర్ధిపూర్ గ్రామానికి చెందిన బూర్గు రవీందర్‌రెడ్డి (51) ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు డిచ్‌పల్లి ఎస్సై ఎండీ షరీఫ్ తెలిపారు. మృతుడు తన పొలంలో పనిచేస్తుండగా కాలుజారి కిందపడినట్లు పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తుండగా మృతుని భార్య ఉమారాణి తన భర్త మృతిపై అనుమానాలు ఉన్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నలంద యాజమాన్యం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్

నిజామాబాద్ అర్బన్, సెప్టెంబరు 5: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని పలు పాఠశాలల్లో గురువారం ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని న్యాల్‌కల్ రోడ్‌లోగల నలంద హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులకు ఆటల పోటీలను నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు అట్లూరి మురళీకృష్ణ, ప్రకాశం, ఇంగు శ్రీనివాస్, ఇంగు నేహా, పద్మావతి, తనుజా, తదితరులు పాల్గొన్నారు. అలాగే నగరంలోని వర్నిరోడ్‌లోగల సేయింట్ జేవియర్స్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శివాజీనగర్ బ్రాంచ్ మేనేజర్ సుధారాణి హాజరై ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పాకాల నర్సింహారావు, ప్రధానోపాధ్యాయురాలు లత పాల్గొన్నారు. అలాగే నగరంలోని సుభాష్‌నగర్‌లోగల కాకతీయ ఒలింపియాడ్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన ఉపాధ్యాయులకు విద్యాసంస్థల డైరెక్టర్ రజినీకాంత్ బహుమతులను అందజేశారు. అదేవిధంగా ఉత్తమ ఉపాధ్యాయులను జ్ఞాపికలతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో-2 ఆధ్వర్యంలో..

సుభాష్‌నగర్: ప్రతిరోజూ ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ఉపాధ్యాయులను ఆర్టీసీ డిపో-2 ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని డిపో-2 కార్యాలయంలో ప్రతిరోజూ బస్సులో ప్రయాణించే ఉపాధ్యాయులకు పెన్నులు, పుష్పగుచ్ఛాలు ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డిపో-2 మేనేజర్ సాయన్న మాట్లాడుతూ.. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దే విధానంలో ఉపాధ్యాయులు తమవంతు పాత్ర పోషిస్తేనే సమాజం బాగుంటుందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం గర్వించదగిన వ్యక్తి సర్వేపల్లి

ధర్పల్లి: ప్రపంచం గర్వించదగిన వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోగల డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీరాం, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

మోపాల్: మోపాల్ మండలంలోని ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని మంచిప్ప, ముదక్‌పల్లి, న్యాల్‌కల్, సిర్పూర్, బాడ్సి, కులాస్‌పూర్, మోపాల్, కంజర్, బోర్గాం(పి), మాధవనగర్ తదితర పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

పెద్దబజార్: సర్వేపల్లి రాధాకృష్ణన్ భారతీయ తత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంలో కీలకపాత్ర పోషించారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి అన్నారు. గురువారం నగరంలోని బీజేపీ కార్యాలయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, శివరాజుకుమార్, రుణదేశ్ శర్మ, కార్పొరేటర్‌లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనది..

సమాజాన్ని సన్మార్గంలో నడపడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జనరల్ మెడిసిన్ విభాగానికి చెందిన పీజీ విద్యార్థులు, జూడా విద్యార్థులు డాక్టర్ ప్రతిమరాజ్‌ను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించారు.

రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో..

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ అధ్యక్షుడు పద్మశ్రీనివాస్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నగరంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో గురువారం ఉపాధ్యాయులు వాసుదేవరావు, గజేంద్రనాథ్, డాక్టర్ కాసర్ల నరేష్‌రావు, శ్రీనివాస్, జ్యోతిలను పద్మశ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ ప్రతినిధులు బంగారి వీరబ్రహ్మం, డాక్టర్ వినోద్ పవార్, సూర్యప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ నుంచే రైతులకు రూ.500ల బోనస్

● రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి



రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ధర్పల్లి, సెప్టెంబరు 5: ఖరీఫ్ పంట నుంచే రైతులకు సన్నవడ్లకు రూ.500ల బోనస్ ఇవ్వనున్నట్లు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రామడుగు ప్రాజెక్టు నిండటంతో అక్కడ ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండల కేంద్రంలో ఊర చెరువుకు సైతం పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఖరీఫ్ పంట నుంచే రైతులకు బోనస్ ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటికే 22లక్షల మందికి రైతు రుణమాఫీ వర్తించినట్లు ఆయన అన్నారు. సాంకేతిక కారణాలతో రైతులకు రుణమాఫీ వర్తించలేదని అన్ని సమస్యలను అధిగమించి రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. రెండులక్షల పై రుణాలకు సంబంధించి బ్యాంకులో ఇప్పటికే డిపాజిట్లు చేశామని 15 రోజుల్లో ప్రక్రియ పూర్తవుతుందని అన్నారు. రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందవద్దని ప్రతిపక్షాలు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రామడుగు ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలను మరమ్మతులు చేసి చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. పంట నష్టాన్ని అధికారులు అంచనా వేస్తున్నారని త్వరలోనే వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని హామీ ఇచ్చారు. అంతకుముందు ఎమ్మెల్యే రామడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దూమల నర్సారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట రామడుగు కాంగ్రెస్ నాయకులు మహేందర్, ఆనంద్, నర్సింగ్‌రావు, తదితరులు ఉన్నారు.

తీజ్ పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే.

సిరికొండ: మండలంలోని ముషీర్‌నగర్ గ్రామంలో గిరిజనులు సంప్రదాయబద్ధంగా నిర్వహించుకున్న తీజ్ పండుగలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాల్గొన్నారు. మహిళలు, యువకులతో కలిసి ఆనందంగా వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలు గిరిజన సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మలు ఎత్తుకొని నిమజ్జనానికి తరలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రన్న, రవి, భాస్కర్‌రెడ్డి, భూపతి, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి

● పీవోడబ్ల్యూ, పీడీఎస్‌యూ, ఐఎఫ్‌టీయూ డిమాండ్

పెద్దబజార్, సెప్టెంబరు 5: కలకత్తాలో ఆర్జికల్ మెడికల్ కళాశాలలో జూనియర్ డాక్టర్‌గా పనిచేస్తున్న అభయపై అత్యాచారం, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని పీవోడబ్ల్యు, పీడీఎస్‌యూ, ఐఎఫ్‌టీయూ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం నగరంలోని సాయిరెడ్డి పెట్రోల్ బంక్ చౌరస్తాలో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ కలకత్తా మహానగరంలో మెడికల్ కళాశాల విద్యార్థిపై జరిగిన అత్యాచారాన్ని దేశంలో ఉన్నటువంటి ప్రజలు, మేధావులు ఖండిస్తున్నారని అన్నారు. నిందితులను గుర్తించి వారిపై అత్యాచార కేసు నమోదు చేయాలని కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘ నాయకులు నీలం లక్ష్మి, సంజన, రేఖ, దేవిక, నీలంసాయిబాబా, రమేష్, శివకుమార్, జన్నారపు రాజేశ్వర్, మోహన్, రవీందర్, రాకేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న దృశ్యం

బాధితుడికి నగదు అప్పగింత

ఖిల్లా, సెప్టెంబరు 5: రైలులో రూ.2లక్షలు పోగొట్టుకున్న బాధితుడికి గుర్తించిన రైల్వే పోలీసులు ఆయనకు అప్పగించారు. హైదరాబాద్‌లోని అరవిందో ఫార్మసిలో మేనేజర్‌గా పనిచేస్తున్న శ్రీధర్‌రెడ్డి రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో కడప నుంచి బేగంపేట్‌కు ప్రయాణించి గురువారం ఉదయం బేగంపేట రైల్వేస్టేషన్‌లో దిగి ఇంటికి వెళ్లిపోయాడు. ఇంటికి వెళ్లిన అనంతరం తనతో తెచ్చుకున్న బ్యాగు కనిపించకపోవడంతో వెంటనే రైల్వే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు వెంటనే స్పందించిన రైల్వే పోలీసులు నిజామాబాద్ రైల్వే పోలీస్ సబ్ ఇన్స్‌పెక్టర్ సాయిరెడ్డి, ఆర్‌పిఎఫ్ ఇన్స్‌పెక్టర్ సుబ్బరెడ్డిలకు సమాచారం అందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిజామాబాద్‌లో సదరు వ్యక్తి ప్రయాణించిన రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలు భోగీలో పరిశీలించగా ఆ వ్యక్తికి చెందిన బ్యాగు కనిపించింది. అందులో సుమారు రెండు లక్షల రూపాయల నగదు ఉన్నట్లు గుర్తించారు. ఆ నగదును సదరు వ్యక్తికి అప్పగించారు. తాను పోగొట్టుకున్న నగదును రైల్వే పోలీసులు గుర్తించి అప్పగించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

జీవితంపై విరక్తి చెంది గృహిణి ఆత్మహత్య

ఖిల్లా, సెప్టెంబరు 5: భర్త అనారోగ్యంతో మృతి చెందడాన్ని జీర్ణించుకోలేక మనస్తాపానికి గురై గృహిణి ఆత్మహత్య చేసుకున్న ఘటన నగరంలోని 4వ పోలీస్ స్టేషన్ పరిధిలో న్యాల్‌కల్ రోడ్‌లో గురువారం వెలుగు చూసింది. న్యాల్‌కల్ రోడ్‌కు చెందిన పూదరి లింగమణి (49) భర్త భోజారాం అనారోగ్యంతో మూడు సంవత్సరాల క్రితం మృతి చెందాడు. వీరికి ముగ్గురు ఆడపిల్లలు ఉండగా వారికి పెళ్లిళ్లు చేసినప్పటికీ మృతురాలి ఆరోగ్యం తరచూ క్షీణిస్తూ వస్తుంది. దీంతో మనస్తాపం చెందిన ఆమె గురువారం బాత్‌రూమ్‌లో గల ఇనుప పైపుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కొన ఊపిరితో వేలాడుతున్న తల్లిని చూసిన కూతురు ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. కూతురు ప్రశాంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

మద్యం మత్తులో కారుతో వీరంగం

ఖిల్లా, సెప్టెంబరు 5: నగరంలోని గాంధీచౌక్ వద్ద గల అమరవీరుల స్థూపానికి మద్యం మత్తులో ఉన్న వ్యక్తి కారుతో వీరంగం సృష్టించాడు. కారుతో గద్దెను ఢీకొట్టాడు. గమనించిన స్థానికులు 1వ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కారును అక్కడే వదిలేసి పరారైనట్లు ఒకటవ టౌన్ ఎస్‌హెచ్‌వో డి.విజయ్‌బాబు తెలిపారు. కారు యజమాని కోసం విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.



కలెక్టర్‌కు పూలకుండి అందజేస్తున్న సబ్ కలెక్టర్లు

కలెక్టర్‌ను కలిసిన సబ్ కలెక్టర్లు

నిజామాబాద్ అర్బన్, సెప్టెంబరు 5: బోధన్, బాన్సువాడ సబ్ కలెక్టర్లుగా నియామకమైన ఐఏఎస్ అధికారులు వికాస్ మహతో, కిరణ్మయిలు గురువారం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతును ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఇటీవల ప్రభుత్వం వారిని బోధన్, బాన్సువాడ సబ్ కలెక్టర్లుగా నియమించగా బాధ్యతలు స్వీకరించిన వారు మర్యాదపూర్వకంగా కలెక్టర్‌ను కలువగా ఆయన అభినందనలు తెలియజేశారు.

మట్టి గణపతులను ప్రతిష్ఠించాలి

● కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

నిజామాబాద్ అర్బన్, సెప్టెంబరు 5: వినాయక చవితి సందర్భంగా ప్రజలంతా మట్టి గణపతులనే ప్రతిష్ఠించాలని తద్వారా పర్యావరణాన్ని కాపాడగలుగుతామని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అన్నారు. గురువారం ఆయన టిజిపిసిబి ఆధ్వర్యంలో పర్యావరణంపై అవగాహన సందర్భంగా ఏర్పాటు చేసిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత అందరిపైన ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమంలో భాగంగా 8 అంగులాల మట్టి గణపతులను అందించి పర్యావరణంపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆటో, ట్రాలీల ద్వారా ప్రదర్శన, మట్టి గణపతి ద్వారా పర్యావరణ పరిరక్షణపై పాఠశాలల్లో, కళాశాలల్లో క్విజ్ కార్యక్రమాలు, తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కిరణ్‌కుమార్, అంకిత్, నగర పాలక సంస్థ కమీషనర్ మకరంద్ తదితరులు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



అధికారులతో మాట్లాడుతున్న నగర మున్సిపల్ కమిషనర్

సుభాష్‌నగర్, సెప్టెంబరు 5: నగరంలోని వరద బాధితుల కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను నగర పాలక సంస్థ కమీషనర్ మంద మకరంద్ పరిశీలించారు. నగరంలోని గూపన్‌పల్లి పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వరద బాధితులకు కల్పిస్తున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. వరద బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆరుబయటకు వెళ్లడానికి బయోటాయిలెట్ బస్సును అందుబాటులో ఉంచారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చౌకబారు ప్రకటనలు మానుకోవాలి

● జిల్లా ఉద్యోగ సంఘ చైర్మన్ అలుక కిషన్

సుభాష్‌నగర్, సెప్టెంబరు 5: వరద బాధితుల కోసం ఒక్కరోజు వేతనాన్ని విరాళంగా ప్రకటించగా.. బోగస్ జేఏసీ నేతగా బాధ్యుడిగా తాను ఇప్పించినట్లు ప్రకటన చేయడం సత్యదూరమని ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవోస్ భవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఒక్క రోజు మూలవేతనం ఇస్తే చౌకబారు ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అజ్ఞాత వ్యక్తులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత ప్రభుత్వానికి కొమ్ముకాసి తొత్తుగా వ్యవహరించి నేడు వైఖరి మారినట్లుగా అందరినీ తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. గుర్తింపు పొందిన ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంఘాల భాగస్వామిగా ఉన్న జాయింట్ యాక్షన్ కమిటీ మారం జగదీశ్వర్ ఏలూరి శ్రీనివాస్‌రావు నాయకత్వంలో పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగ సంఘాల్లో గందరగోళం సృష్టిస్తూ గుర్తింపు సంఘాల్లో భాగస్వామ్యం దొరకని వ్యక్తులను కొందరిని పోగు చేసి జేఏసి నాయకులుగా చెలామని అవుతూ ఇటు సంఘాలను, అటు ప్రజలను గందరగోళానికి గురిచేయడం భావ్యం కాదన్నారు. కార్యక్రమంలో నేతికుంట శేఖర్, సహ అధ్యక్షుడు చిట్టినారాయణరెడ్డి, సతీష్, జాకీర్ హుస్సేన్, ఉమాకిరణ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.